## మెగా ఎగ్జిబిషన్ సేల్స్ నిలిపివేయాలని మున్సిపల్ చైర్ పర్సన్‌కు వినతి



ప్రజాపక్షం/జనగామ : జనగామలో దసరా పండుగను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు కేసిన మెగా ఎగ్జిబిషన్ సేల్స్‌ను వెంటనే నిలిపివేయాలని జనగామ పట్టణ బట్టల వర్తక సంఘం నాయకులు కోరారు. గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, కమిషనర్ రాజశేఖర్‌రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వర్తక సంఘం నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ వ్యవస్థల దెబ్బకు సాధారణ, చిన్న, మధ్య తరగతి వ్యాపారులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కొత్తగా ఏర్పడే ఎగ్జిబిషన్ల వలన చిరు వ్యాపారుల పరిస్థితి ఆందోళనగా ఉందని వెంటనే జనగామలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను నిలిపివేయాలని కోరారు. ఎగ్జిబిషన్ అనుమతులు నిలిపివేయాలని లేనిచో ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం శాశ్వత అధ్యక్షులు అన్వర్, గౌరవ అధ్యక్షులు గాడిపల్లి బాలరాజు, అధ్యక్షులు భోగ కైలాసం, ప్రధాన కార్యదర్శి ఆమంచ రవి కుమార్, కోశాధికారి గాడిపల్లి కిషోర్‌కుమార్, ఉపాధ్యక్షులు కేమిడి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 02 అక్టోబరు, 2026 | పేజీలు : 08

# ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం




ప్రజాపక్షం/మహబూబాబాద్: అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సంక్షేమ, మహిళా, శిశు, వికలాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ మహబూబాబాద్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముందు మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్, దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారుల కోసం నిర్వహించిన "తొలిముద్ద" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి పాల్గొని చిన్నారులకు స్వయంగా ఆహారం అందించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, సమగ్ర అభివృద్ధి కోసం అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.అనంతరం నిర్వహించిన అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ మాట్లాడుతూ తల్లి దండ్రులను, వృద్ధులను కంటికి రెప్పలా చూసుకోవడం కుటుంబ సభ్యుల ప్రాథమిక కర్తవ్యమని అన్నారు. ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారికి ఎలాంటి సమస్యలు తలెత్తినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు, తన నిజ జీవితంలో జరిగిన సంఘటనలు గుర్తుకు చేసుకుని భావోద్వేగానికి లోనై కంటా తడి పెట్టుకున్నారు, బిజి షెడ్యూల్ వలన పిల్లలతో ఆత్మీయంగా సమయం గడపడం లేదని ఇతరులకు అలాంటి పరిస్థితులు రాకుండా పిల్లలకు మానవత్వ విలువలు నేర్పించే బాధ్యత అందరూ తీసుకోవాలన్నారు, జిల్లా కేంద్రంలో ప్రత్యేక నందనవనం లాగా స్థలం కేటాయించి ఒక్క భవనం నిర్మాణం, చేయడానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ సమాజానికి విశేష సేవలందించిన పెద్దలను గౌరవించుకోవడం మన సంస్కృతిలో భాగమని తెలిపారు. వృద్ధాప్యంలో వారికి అవసరమైన ఆరోగ్య సేవలు, ప్రభుత్వ పింఛన్లు, సంక్షేమ పథకాలను పారదర్శకంగా, ప్రాధాన్యత క్రమంలో అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే సీనియర్ సిటిజన్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే స్పందించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి సైబర్ మోసాలు గురికావద్దని, ఫేక్ కాల్స్, డిజిటల్ అరెస్ట్ లు అని వచ్చే బెదిరింపు కాల్స్ కు భయపడవద్దన్నారు. వయో వృద్ధులు కుటుంబానికి, సమాజానికి అందించిన సేవలను గుర్తించి, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం మరియు సమాజం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరాన్ని వక్తలు వివరించారు. కార్యక్రమంలో వృద్ధులతో ప్రజాప్రతినిధులు, అధికారులు, సీనియర్ సిటిజన్స్ సంఘం ప్రతినిధులు మమేకమై, వారి సమస్యలు, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు.

**వయోవృద్ధుల సూచనలు సమాజాభివృద్ధికి అవసరం: ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు**

శాసనమండలి సభ్యులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ, వయోవృద్ధుల అనుభవం, సూచనలు సమాజాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. వారి హక్కుల రక్షణకు చట్టాలు ఉన్నప్పటికీ, కుటుంబాల్లో మానవీయ విలువల ద్వారానే వారికి నిజమైన భద్రత, ఆనందం లభిస్తాయని స్పష్టం చేశారు.పాతతరం, కొత్త తరం జీవితం మొత్తం అనుభవించి ఉన్నామని ప్రస్తుత వయస్సులో ప్రశాంత మనసు ఆహ్లాదకరమైన వాతావరణంలో చర్చించుకోవాలని అనవసరమైన విషయాలకు వెళ్లకుండా సంతోషంగా జీవితం గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది రాజు, హరీష్, బిక్షపతి, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్తయ్య, జనరల్ సెక్రటరీ రామారావు, రామిరెడ్డి, ఉపేందర్, రవీందర్ గుప్తా, తదితరులు అధిక సంఖ్య లో వయో వృద్ధులు, తదితరులు హాజరయ్యారు.

### వయోవృద్ధుల సంక్షేమానికి

## ప్రభుత్వం కట్టుబడి ఉంది



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ప్రజాపక్షం/భూపాలపల్లి: వయోవృద్ధుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో మహిళా, శిశు, దివ్యాం గులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన పాల్గొన్నారు. తల్లిదండ్రులను వేధిస్తూ, వారి ఆస్తులను స్వాధీనం చేసుకునే వారిపై వయోవృద్ధుల సంక్షేమ చట్టం ప్రకారం చర్యలు తీసుకునే అధికారం ఉందన్నారు. అవసరమైతే పిల్లల పేరిట బదిలీ చేసిన ఆస్తులను తిరిగి తల్లి దండ్రుల పేరు మీదకు మార్చే అవకాశం కూడా ఉందని వివరించారు. అ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం ద్వారా వారి హక్కులకు చట్టపరమైన రక్షణ కల్పించిందని తెలిపారు. పిల్లలు తల్లిదండ్రుల పోషణ బాధ్యతను విస్మరిస్తే ఆర్డీఓ కోర్టు ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు జిల్లా వ్యాప్తంగా వయోవృద్ధుల వారోత్సవాలు నిర్వహించి పలు సేవా, అవగాహన కార్యక్రమాలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, బుర్ర కొమురయ్య, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, డీఎంహెచ్ఓ డా।। మధుసూదన్, డీఆర్డీఓ బాలకృష్ణ, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఈత వనాల పెంపకంతో చెరువు కట్టకు భద్రత

మాజీ మంత్రి హరీష్‌రావు

ప్రజాపక్షం/ సిద్దిపేట: మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించినప్పుడు పెద్ద ఎత్తున ఈత చెట్లు నాటామని, ఇప్పుడు అవి కల్లు ఇస్తున్నాయని మాజీ మంత్రి హరీష్‌రావు వెల్లడించారు. గురువారం నంగునూర్ మండలం అక్కనేపల్లి గ్రామంలో జరిగిన ఈత వనాల పెంపకం కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం అయిల్‌పామ్ తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ. నియోజక వర్గంలోని చిన్నకోడూరు, లింగారెడ్డిపల్లి, పుల్లూరు, చింతమడక వంటి గ్రామాల్లో నాటిన ఈత చెట్లు ఇప్పుడు కల్లు ఇస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈత వనాల పెంపకం ద్వారా చెరువు కట్టలకు భద్రత ఏర్పడిందని, గౌడ సామాజిక వర్గానికి ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయని ఆయన అన్నారు. గతంలో నాటిన చెట్లను ప్రజలు బాగా కాపాడుకున్నారని, ఇప్పుడు కొత్తగా నాటిన 500 చెట్లను కూడా శ్రద్ధగా పెంచాలని ఆయన కోరారు. త్వరలో ఈ జిల్లా చెరువులకు కాళేశ్వరం నీళ్ల తీసుకువచ్చే బాధ్యత తాను తీసుకుంటానని, తద్వారా చెరువులు నిండుగా ఉండి ఊరందరికీ మేలు జరుగుతుందని ఆయన భరోసా ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చెట్టు పన్ను రద్దు చేయడం, కొత్త సొసైటీలకు అవకాశం ఇవ్వడం, పాత బకాయిల రద్దు, ఆటోమేటిక్ రిన్యూవల్ విధానం వంటి నిర్ణయాల ద్వారా గీత కార్మికులకు మేలు జరిగిందని ఆయన వివరించారు. గౌడ సామాజిక వర్గీయులకు దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగితే ఆరు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇచ్చే విధానాన్ని కేసీఆర్ గారు తీసుకువచ్చారని, అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆ డబ్బులు ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ, అయిల్ ఫెడ్ అధికారులు సమన్వయం తో ఎప్పటికప్పుడు రైతు లకు సకాలంలో యూరియా, నీళ్లు అందించే విధంగా చూడాలని చెప్పారు.



**మూడేండ్లలో మూడగుల రోడ్డు పనులు జరుగలేదు..300 కోట్ల పనులు పెండింగ్:** సిద్దిపేట నియోజకవర్గంలో అద్దంలా ఉండే రహదారులు గుంతల మయంగా మారాయని మాజీ మంత్రిహరీష్‌రావు అన్నారు. గురువారం ఆర్అండ్‌బి కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్‌లో 512 కోట్ల నిధులు మంజూరు చేసుకుంటే 200 కోట్లలో పనులు పూర్తయినాయని, మరో 300 కోట్ల పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రింగ్ రోడ్డు ఆగిపోయిందని. రోడ్డు విస్తరణ పనులు జరగటంలేదన్నారు. నియోజకవర్గంలో రోడ్లు గుంతల మయంగా మారాయన్నారు.త్వరలో ఈ గుంతల మయరోడ్ల శ్రమదానం ద్వారా పూడుస్తామన్నారు.నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆర్అండ్‌బి ఎస్ఇ సారంగపాణి, ఈఈలు భాస్కర్, షెహనాజ్,అంబిక, నాగరాజు,రఫీలు పాల్గొన్నారు.

## ఇంటిపై సోలార్...విద్యుత్ బిల్లులకు ఉపశమనం

ప్రజాపక్షం/నెక్కొండ: ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకంపై విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు మూడు రోజుల పాటు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అక్టోబర్ 1 నుండి 3వ తేదీ వరకు నర్సంపేటలోని రైతు వేదిక కార్యాలయ ప్రాంగణంలో ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ, రెడ్‌కో ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఇంటి పైకప్పులపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు, పథకం ద్వారా లభించే ప్రయోజనాలు, దరఖాస్తు విధానం తదితర అంశాలపై సదస్సుల్లో అవగాహన కల్పించనున్నారు. వివిధ సోలార్ కంపెనీల ప్రతినిధులు, బ్యాంకుల అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు అందుబాటులో ఉండి వినియోగదారులకు అవసరమైన సమాచారం, ఆర్థిక సహాయంపై వివరాలు అందించనున్నారు. నెక్కొండ మండల పరిధిలోని విద్యుత్ ఏఈ చిరంజీవి, వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## దరఖాస్తు ఉంది...పెన్షన్ లేదు!

ప్రజాపక్షం/నెక్కొండ: పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నా.. కార్యాలయంలో దరఖాస్తే లేదంటున్నారని ఆరోపిస్తూ ఓ లబ్ధిదారురాలు ఎంపిడిఓకు ఫిర్యాదు చేసింది. నెక్కొండ మండలం లోడియా వ్యాగనాయక్ తండ శివారు భూక్య తండాకు చెందిన లావుడియా పద్మ, తన భర్త దేవేందర్ పేరుతో పెన్షన్ కోసం పంచాయతీ కార్యదర్శి బిలోని శ్రీనివాస్‌కు దరఖాస్తు చేసినట్లు తెలిపారు. తనకు పెన్షన్ పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నప్పటికి, కార్యదర్శి దరఖాస్తును ఉన్నతాధికారులకు పంపకుండా నిర్లక్ష్యంగా దాచారని పద్మ ఆరోపించారు. ప్రస్తుతం దరఖాస్తే లేదని చెప్పడం అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. దరఖాస్తును గుర్తించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు తనకు పెన్షన్ మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని నెక్కొండ ఎంపిడిఓ యాసం లావణ్యకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దరఖాస్తుల స్వీకరణ, నమోదు, ఉన్నతాధికారులకు పంపే ప్రక్రియపై అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని ఆమె కోరారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవు: ఎస్ఐ



ప్రజాపక్షం/కమలాపూర్: కమలాపూర్ ఎస్ఐ మధు తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో ఉప్పల్ గ్రామం వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న విలాసాగర్ గ్రామానికి చెందిన కుక్కల గణేష్, ఎడ్డూరి సతీష్, గరిగంటి రాజేందర్, చిలుక అశోక్‌లను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న ఇసుక రవాణా చేస్తున్న 4 ట్రాక్టర్లను సీజ్ చేసి, సంబంధిత వ్యక్తుల పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధు మాట్లాడుతూ... అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఇసుక రవాణా సమయంలో డ్రైవర్ గ్రామాలలో ప్రయాణించేటప్పుడు అతి వేగంతో ప్రయాణం చేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని, అంతేకాకుండా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. ఇకముందు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే ప్రజలు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## మహిళా ఉద్యమకారిణి పూలక్క మృతి ఉద్యమాలకు తీరని లోటు




ప్రజాపక్షం/ఖానాపురం: ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రగతిశీల మహిళా సంఘం(పివోడబ్ల్యు) అధ్యక్షురాలు కామ్రేడ్ పూలక్క అకాల మరణం చెందారు. ఆమె మృతికి సంతాపంగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకటి రాజేందర్ అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. పలువురు వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని పూలక్క సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పివోడబ్ల్యు తెలంగాణ రాష్ట్ర కమిటీ జాతీయ కన్వీనర్ ఝాన్సీ, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి మండల వెంకన్న, ఐఎఫ్‌టియూ రాష్ట్ర సహాయ కార్యదర్శి అనురాధ మాట్లాడుతూ పూలక్క మృతి మహిళా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు. నిరుపేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె నిరంతరం కృషి చేశారని తెలిపారు. మహిళలపై వివక్ష, అసమానతలు లైంగిక వేధింపులు, అత్యాచారాలకు వ్యతిరేకంగా జరిగిన అనేక ఉద్యమాల్లో కీలకంగా పనిచేశారని గుర్తు చేశారు. ప్రజా ఉద్యమాల్లో భాగస్వామ్యమై ఎన్నో కష్టాలను ఎదుర్కొన్న పూలక్క నిబద్ధత కలిగిన కార్యకర్తగా నిలిచారని అన్నారు. ప్రజల కోసం నిజాయితీగా, నిస్వార్థంగా పనిచేశారని పేర్కొన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. పూలక్క కుటుంబ సభ్యులకు, ఉద్యమ సహచరులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు జక్కుల తిరుపతి, పార్టీ జిల్లా కమిటీ నాయకుడు ఈడెంపాక శ్రీశైలం, డివిజన్ నాయకుడు గటి కృష్ణ, ఐఎఫ్‌టియూ జిల్లా అధ్యక్షుడు దయాకర్, సాంబన్న, ప్రదీప్, పాల్గొన్నారు.

## నెక్కొండలో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేయాలి



ప్రజాపక్షం/నెక్కొండ: నెక్కొండ మండల కేంద్రంలో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, న్యాయవాది లావుడ్య తిరుమల్ చౌహాన్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్లవాడ సహకార సంఘ చైర్మన్ ఆవుల శ్రీనివాస్‌లు కోరారు. ఈ మేరకు నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు. నెక్కొండ మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు వివిధ న్యాయపరమైన పరిష్కారం కోసం దూర ప్రాంతాల్లోని కోర్టులను ఆశ్రయించాల్సి వస్తుందని తెలిపారు. కోర్టు ఏర్పాటు చేస్తే ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా కావడంతో పాటు న్యాయ సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. పేదలు, రైతులు, మహిళలకు ప్రత్యేకంగా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. నెక్కొండలో కోర్టు ఏర్పాటుకు ఉన్నతాధికారులు న్యాయశాఖ దృష్టికి సమస్యను తీసుకెళ్ళి అవసరమైన చర్యలు చేపట్టాలని ఎంఎల్ఏను కోరారు. దీనిపై శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు.

## అండర్ బ్రిడ్జి సమస్యపై గులాబీ పూలతో నిరసన



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: శివనగర్ 35వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ కాండిడేట్ మేరుగు అశోక్ అధ్యర్యంలో అండర్ బ్రిడ్జి వద్ద నీటి పైప్‌లైన్ లికేజి అరికట్టాలని, లికేజీ వాటర్, చేపలు కడిగే నీళ్లతో, డ్రైయినేజీ వాటర్‌తో బురద కంపుతో ఉన్న అండర్ బ్రిడ్జి సమస్యకు పరిష్కారం చూపించాలని డిమాండ్ చేస్తూ గులాబీ పూలు చల్లి వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాయిపేట్ ఫిల్టర్ బెడ్ నుండి వచ్చే త్రాగునీరు పైప్ పగిలి అనేక నెలలు అవుతున్న అధికారులు అలసత్వంతో అండర్ బ్రిడ్జి బురద మయం అవుతుందని, చేపలు కడిగే నీళ్లు, డ్రైనేజీ వాటర్ అండర్ బ్రిడ్జి కింద చేరి బురదతో కంపు కొడుతుందని, ఇదేనా స్మార్ట్ సిటీ అంటే అని అధికారులను ప్రశ్నించారు. లికేజీ అవ్వడంతో గేట్ ఇతలి ప్రజలు కలుషిత నీరు త్రాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు అలసత్వం వీడి సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ పద్మశాలి అధ్యక్షుడు గడ్డం రవి, శివనగర్ నాయకులు పాలేపు శ్రీనివాస్, వెంగళదాస్ కృష్ణ, తోట దేవేందర్, సందేల రాంబాబు, చింత రాజు, గడ్డం శ్రీనివాస్, బజ్జూరి అంజయ్య, ఆదెపు శ్రీనివాస్, అంకతి అఖిల్, అల్లి ప్రవీణ్, యూసుబ్, డికె రాజు, మేకల కార్తీక్, గటిక రాంచందర్, చిన్న, గడ్డం సాయి విక్షిత్, కస్తూరి రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకులకు సముచిత స్థానం



ప్రజాపక్షం/దుగ్గొండి : వరంగల్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన శానబోయిన రాజుకుమార్ ముదిరాజ్ ను గిర్నిబావి కనిష్క ఫంక్షన్ హాల్‌లో ముదిరాజ్ మహాసభ దుగ్గొండి మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి మాట్లాడుతూ నిత్యం సమాజంలో ఉంటూ సేవా కార్యక్రమాలు చేపడుతూ రక్తదానం శిబిరాలు నిర్వహిస్తూ ఎందరికి ఆదర్శంగా నిలుస్తున్న శానబోయిన రాజ్ కుమార్ సేవా దృక్పథం నికి సముచిత స్థానం దక్కిందన్నారు. సన్మాన గ్రహీత శానబోయిన రాజకుమార్ మాట్లాడుతూ దుగ్గొండి మండలంలో ఉన్నటువంటి ఆయా గ్రామాల ముదిరాజ్ కుల పెద్దలు పెద్ద ఎత్తున తరలివచ్చి నాకు శుభాకాంక్షలు తెలిపి నాపై చూపిస్తున్న ప్రేమ ఆధార అభిమానాలు ఎల్లప్పుడూ ఉండాలని మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని రాబోయే రోజుల్లో అందరి సంక్షేమం కోసం పనిచేస్తానని సన్మానం చేసిన అందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దండు చిరంజీవి, పల్లె రమేష్, నేదురు రాజేందర్, ఓరుగంటి తిరుపతి, మంద దేవరాజు, సారా రాములు, ఈర్ల నరేష్, ఓరుగంటి అశోక్, గొర్రె రాంబాబు, చాగంటి రాజు, పొన్నం వంశీ, గొర్రె రమేష్, లక్క రమేష్, సోదా సమ్మయ్య, గంగరబోయిన రాజు, తుమ్మనపల్లి మహేందర్, తుమ్మలపల్లి రాజు, జటబోయిన రాజు, రఘు తదితరులు పాల్గొన్నారు.

## లెక్కలు తేల్చుకుందాం.. బహిరంగ చర్చకు రండి

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: వరంగల్ జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ లావాదేవీలపై బహిరంగ చర్చకు సిద్ధమని ఆ సంఘం అధ్యక్షుడు వేముల భూపాల్ తెలిపారు. సంఘం లెక్కలపై మాజీ అధ్యక్షుడు వంగాల సమ్మిరెడ్డి చేస్తున్న విమర్శలకు ఆయన స్పందించారు. ప్రస్తుత సంఘం లావాదేవీలకు సంబంధించిన లెక్కలను సభ్యుల సమక్షంలో వెల్లడించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. గతంలో సమ్మిరెడ్డి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో జరిగిన లావాదేవిల వివరాలు కూడా సభ్యుల ముందు వెల్లడించాలని డిమాండ్ చేశారు. సంఘం లావాదేవీల వివరాలను సభ్యులకు తెలియజేయకుండా గతంలో రాజీనామా చేసి తప్పుకున్న సమ్మిరెడ్డి ఇప్పుడు అదే సంఘం వ్యవహారాలపై ప్రశ్నలు లేవనెత్తడం ఏమిటని భూపాల్ ప్రశ్నించారు. ప్రస్తుత లెక్కలతో పాటు గత లెక్కలను కూడా సభ్యులకు వెల్లడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎండి జాకీర్‌తో పాటు పలువురు లారీ యజమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచు రాజారాం

ప్రజాపక్షం/నల్లబెల్లి : నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి సమక్షంలో నల్లబెల్లి మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి గురువారం హైదారబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు . ఈ సందర్భంగా ఎంఎల్ఎ దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నల్లబెల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి వైభవం వస్తుందని రాజారాం చేరికతో పార్టీ బలం పెరిగిందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పని చేసిన సీనియర్ నాయకులు పార్టీలో చేరి ప్రజా సమస్యలు ,గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు ,ప్రభుత్వ సంక్షేమ పథకాల కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల సాధనకు కృషి చేయ్యాలన్నారు . కాంగ్రెస్ పార్టీలో చేరిన రాజారాం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మాలోతు చరణ్‌సింగ్ ,పిఎసిఎస్ చైర్మన్ ఎర్రబెల్లి రఘుపతిరావు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధూరి తిరుపతిరావు ,మాసనపెల్లి అఖిల్ తదితరులు పాల్గొన్నారు .

## వయోవృద్ధులు గ్రంథాలయం లాంటివారు

ప్రజాపక్షం/నర్సంపేట: వృద్ధులంటే కేవలం వయసు పైబడిన వారే కాదు వారు సమాజానికి నడిపించే గ్రంథాలయము లాంటివారని నర్సంపేట సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు నల్ల మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా నర్సంపేట సీనియర్ సిటిజన్ కార్యాలయము లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భాంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి తమ జీవితాలను అంకితం చేసి అనుభవాలతో సమాజానికి మార్గదర్శకులుగా సేవలందించారన్నారు. వృద్ధులంటే కేవలం వయసు పైబడిన వారే కాదు వారు సమాజానికి నడిపించే గ్రంథాలయము లాంటివారన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ద్వారా 80 సంవత్సరాలు పైబడిన పదిమంది వృద్ధులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో సంఘం గౌరవ అధ్యక్షులు కోదాటి వీరస్వామి, ముఖ్య సలహాదారు వడ్లకొండ సాంబయ్య, ఉపాధ్యక్షులు కొలిశెట్టి పూర్ణచంద్ర రావు, పోగుల భూపాల్ రెడ్డి, దొంతి రాజిరెడ్డి, గండి లింగయ్య, ఈశ్వర మూర్తి, కూచన శ్రీనివాసరావు , చిలుముల సత్తయ్య, వంటేరు మల్లయ్య, లీగల్ అడ్వైజర్ షేక్ రహీముద్దీన్, అంబటి సత్యనారాయణ రాజు, ఏసీడీపీఓ జ్యోతి, కార్యవర్గ సభ్యులు సుమారు 150 మంది వయోవృద్ధులు పాల్గొన్నారు.

## బిసి బాలుర హాస్టల్‌ను సందర్శించిన తహసీల్దారు

ప్రజాపక్షం/చిట్యాల: విద్యార్థులకు విద్యతో పాటు హాస్టల్లో కూడా అన్ని రకాల మెరుగైన వసతులు ఉంటేనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి విద్యను అభ్యసించగలుగుతారని స్థానిక తహసీల్దారు వసంతరావు తెలిపారు. మండల కేంద్రంలోని బిసి బాలుర హాస్టల్‌ను తహసీల్దారు తూకుంట్ల వసంతరావు గురువారం రెవెన్యూ సిబ్బందితో కలిసి సందర్శించడం జరిగింది. హాస్టల్లోని వసతుల గురించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి సమస్యల పట్ల అడిగి తెలుసుకున్నమన్నారు. ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పించినప్పటికీ హాస్టల్ వార్డెన్లు విద్యార్థుల పట్ల అంకితభావంతో, ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు అన్ని రకాల సమస్యల పట్ల మెళకువలతో మెదులుకోవాలని సూచించమన్నారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా : సర్పంచ్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని సర్పంచ్ కుల్ల మోహన్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వడ్డేగూడెంలో రూ.10లక్షలతో నిర్మించనున్న ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులను వార్డు సభ్యులు, స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్గత రోడ్ల నిర్మాణంతో గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమార్, నాయకులు ఎల్లయ్య, బిక్షపతి, సారంగం, అనిల్, శ్రీలత శివ రాజు, మమత రాజు, భాగ్యమ్మ దాసు, మొగిలి, యాకయ్య, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తికి లక్ష రూపాయల బిమా చెక్ అందజేత

**ప్రజాపక్షం/జనగామ:** రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన పాలకుర్తి మండలంలోని బొమ్మెర గ్రామానికి చెందిన వంగా నాగరాజు అనే వ్యక్తికి గాయత్రి కోఆపరేటీవ్ బ్యాంక్ నుండి బెన్ఫిషర్ కింద యాక్సిడెంట్ పాలసీలో భాగంగా బ్యాంక్ నుండి లక్ష రూపాయల చెక్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. గురువారం గాయత్రి కోపరేటీవ్ బ్యాంక్‌లో ఈ చెక్‌ను నాగరాజు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి కోపరేటీవ్ బ్యాంక్ మేనేజర్ పోలు ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ పార్ట 13వ వార్డు అధ్యక్షులు మిద్దెపాక స్టాలిన్, పొన్నం గణేష్, మహేష్, మాధవి, ఇందిరా గాంధీ పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి, నీటి సంరక్షణపై దృష్టి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** గ్రామ పంచాయతీల అభివృద్ధి నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో వి వేదవతి సూచించారు. గురువారం తీగారం, పాలకుర్తి గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలలో ఆమె మాట్లాడారు. భూగర్భ జలమట్టాల పెంపునకు బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు, పంట కుంటలు, ఇంకుడు గుంతలు, తదితర పనులను చేపట్టాలని సూచించారు. ఉపాధిహామీ పనులలో కూలీల హాజరు పెంచి, గ్రామీణాభివృద్ధి ప్రణాళికలను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కుమారస్వామి, విజయ నాగన్న, ఉప సర్పంచ్ కిరణ్, మహేష్, శ్రీనివాస్ రెడ్డి, కొమురయ్య, కుమార్, పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/కమలాపూర్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమలాపూర్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం మర్రిపల్లిగూడెం పరిధిలో గల వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని వైద్యులు ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 72 మంది గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జ్వరంతో పాటు ఇతర అనారోగ్య లక్షణాలు ఉన్న 9 మంది నుంచి రక్త నమూనాలను సేకరించి డెంగ్యూ, మలేరియా తదితర పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, మాందాటి రాజు, ఏఎన్‌ఎం సుజాత, బాబు, గోవర్ధన్, రాధ, కవిత, మౌనిక, సునీత, రజితతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజకీయ యవనికపై ఏకం భారత్ పార్టీ అరంగేట్రం




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** కులం, మతం, వర్గం అనే రాజకీయ అడ్డుగోడలను బద్దలుకొట్టి, దేశంలో సరికొత్త రాజకీయ విప్లవానికి నాంది పలుకుతూ ఏకం భారత్ పార్టీ వరంగల్‌ఖమ్మంనల్గొండ పట్టభద్రుల ఎన్నికల క్షేత్రంలోకి అడుగుపెట్టిందని ఆ పార్టీ నాయకులు తెలిపారు.ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కుల,మతాలకు అతీతంగా విద్యావంతులైన యువతను ఏకం చేసి, అవినీతి రాజకీయాలకు చరమగీతం పాడాలనే లక్ష్యంతో ఏకం భారత్ పార్టీ ప్రస్థానం మొదలైందని తెలిపారు.పార్టీ ఆగమనం సందర్భంగా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో, యువతలో ఓటు హక్కుపై చైతన్యం తీసుకురావడానికి పార్టీ ఆధ్వర్యంలో ఒక్క ప్రత్యేక ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. చదువుకున్న విద్యావంతులైన యువత ఓటరుగా నమోదు చేసుకోవడంలో కనీస ఆసక్తి చూపకపోవడం అత్యంత విచారకరం అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విద్యావంతులు ఓటింగ్ ప్రక్రియకు దూరంగా ఉంటే, ప్రజాస్వామ్యం అవినీతిపరుల చేతుల్లోకి వెళ్తుందని వారు హెచ్చరించారు.నాణ్యమైన ఉచిత విద్య, స్థానికంగానే ఐటీ, ఫార్మా ఉద్యోగాల కల్పన, ఓటుకు నోటు వ్యవస్థను రూపుమాపడమే ప్రధాన ధ్యేయంగా ఏకం భారత్ పార్టీ పనిచేస్తుందని వారు తెలిపారు. ఓటును అమ్ముకునే బానిస బతుకులు వదిలేసి, వ్యవస్థను శాసించే నాయకులుగా ఎదగాలని, ఈ మార్పు కోసం వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలకు చెందిన విద్యావంతులు, సామాజిక కార్యకర్తలు వాలంటీర్లుగా కదిలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏకం భారత్ పార్టీ ప్రెసిడెంట్ బ్రదర్ షఫీ, వైస్‌ప్రెసిడెంట్ గజేందర్ దాస్ పాల్గొన్నారు.

## యూనివర్సిటీ ఉద్యోగులకి కనీస వేతనం రూ. 30,000 ఇవ్వాలి



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** కాకతీయ యూనివర్సిటీలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం 30 వేల రూపాయలు ఇవ్వాలని,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఈరోజు అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ముందు పెద్ద ధర్నా చేశారు.ఈ సందర్భంగా సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ యూనివర్సిటీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో పాలకవర్గాలు పూర్తిగా విఫలమయ్యాయని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.టెక్నికల్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు రిటైర్మెంటైన, ఆకాల మరణం చెందిన ప్రతి ఉద్యోగి కుటుంబానికి 7 లక్షల క్యాష్ కాంపెన్సేషన్ క్రింద ఇవ్వాలని,కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఇపిఎఫ్, ఇఎస్ఐ వెంటనే అమలు చేయాలి.కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఏ క్యాడర్ లో మరణించితే అదే క్యాడర్ లో ఉద్యోగం ఇవ్వాలన్నారు.యూనివర్సిటీల రాష్ట్ర అధ్యక్షులు మెట్టు రవి కాంట్రాక్టు యూనియన్ అధ్యక్షులు పి విష్ణువర్ధన్ మాట్లాడుతూ డిగ్రీ అర్హత కలిగి కంప్యూటర్ అనుభవం కలిగిన వారికి డాటా ఎంట్రీ ఆపరేటర్ ఇవ్వాలని,అడ్డా లేబర్స్ కు జీతాలు జాప్యం జరగకుండా ప్రతి నెల 5వ తేదిలోపు జీతాలు చెల్లించాలి.అడ్డా లేబర్లకి రూ. 440 జీతం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో రాము బొక్క మొగిలి, రవికుమార్, కే రామచందర్, చిరంజీవి, శోభన్, రణధీర్, రాజమౌళి లతోపాటు పెద్ద సంఖ్యలో ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.

## నడికూడ మండల ఉత్తమ టీచర్లకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/నడికూడ:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని నడికూడ మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను సన్మానించే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు అధ్యక్షత వహించగా, ఎంపీడీవో రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నడికూడ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన 16 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, ప్రశంసాపత్రాలు జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ హనుమంతరావు,ఎంపీడీఓ రామకృష్ణ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు మరింత బాధ్యత,అంకితభావం, వృత్తి నిబద్ధతతో పనిచేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీటీఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి, మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రధాన బాధ్యులు మోడెం రాజేందర్ బాబు,రావుల రమేష్, శ్రావణ, బిక్షపతి, రవీందర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు రఘుపతి, కవిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్ సాంకేతికతపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్:** కాకతీయ విశ్వవిద్యాలయం మహిళ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాలలోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ) విభాగం వారికి గురువారం విద్యార్థులకు సౌర విద్యుత్ సాంకేతికత, ప్రస్తుత ఆవిష్కరణలు, ఉద్యోగ అవకాశాలు, కెరీర్ మార్గదర్శకత్వంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సౌర విద్యుత్ సాంకేతిక నిపుణులు డాక్టర్ బి. శివ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రత్యేక ఉపన్యాసం అందించారు. సౌర విద్యుత్ రంగంలో జరుగుతున్న తాజా సాంకేతిక పరిణామాలు, ఆధునిక సోలార్ పవర్ టెక్నాలజీలు, పునరుత్పాదక ఇంధన రంగంలో భవిష్యత్ అవకాశాలు, ఇంజినీరింగ్ విద్యార్థులకు అందుబాటులో ఉన్న వివిధ ఉద్యోగ అవకాశాల గురించి ఆయన వివరించారు.అలాగే, విద్యార్థులు తమ ఇంజినీరింగ్ విద్యను పూర్తిచేసుకున్న అనంతరం సౌర విద్యుత్, పునరుత్పాదక ఇంధనం, సంబంధిత పరిశ్రమల్లో కెరీర్‌ను ఎలా అభివృద్ధి చేసుకోవచ్చో ఆయన సూచనలు అందించారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలు, ప్రాక్టికల్ నాలెడ్జ్, నిరంతర అభ్యాసం యొక్క ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. బిక్షాలు, ఈఈఈ విభాగం ఇన్‌చార్జి తూర్పాటి వెంకటేష్, అధ్యాపకులు ఎస్. సాహితి, యశస్విని తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరిశ్రమ నిపుణుల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం, ఉద్యోగ అవకాశాలు, కెరీర్ మార్గదర్శకత్వం అందించడం ద్వారా ఇటువంటి కార్యక్రమాలు వారి భవిష్యత్ కెరీర్‌కు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని కళాశాల ప్రతినిధులు తెలిపారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/కమలాపూర్:** మొబైల్, లాప్‌టాప్ వాడే ప్రతి వ్యక్తి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కమలాపూర్ సిఐ నవీన్ ప్రజలకు పిలుపునిచ్చారు. సురక్షక తిరంగా కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై కమలాపూర్ బస్టాండ్ వద్ద ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... సైబర్ నేరగాళ్ళు అనేక రకమైన ఆశలు చూపిస్తూ ప్రలోభాలకు గురిచేస్తూ మీ వద్ద ఉన్న బ్యాంకులోని డబ్బులు కాజేసేందుకు ఓటిపి నెంబర్లను తెలపాలంటూ మీకు అధిక మొత్తంలో డబ్బులు వస్తాయని మాయచేస్తూ మీ సొమ్మును కాజేస్తున్నారని అన్నారు. అనుకోకుండా ఎవరైనా సైబర్ వలలో పడ్డట్లయితే వెంటనే 1930 కి కాల్ చేసి అప్రమత్తం అవ్వాలని సిఐ విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా అసాంఘిక గంజాయి వంటి కార్యకలాపాలకు పాల్పడినట్లు ఎవరైనా వ్యక్తులను గమనిస్తే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మధు, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు, యువత పాల్గొన్నారు.

## మండ అనసూయమ్మకు ఘన నివాళులు

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన మండ అనసూయమ్మ ఈ నెల 28వ తేదీన 85 సంవత్సరాల వయసులో మృతి చెందారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం వారి కుటుంబ సభ్యులను సిపిఐ నాయకులు కలిసి అనసూయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిరబోయిన కర్నాకర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశబోయిన శ్రీనివాస్, సదాశివ, సారంగ పాణి పాల్గొని అనసూయమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనసూయమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## బ్యాడ్మింటన్‌లో బంగారు పతకం సాధించిన ఎస్ఐ సురేష్

**ప్రజాపక్షం/వేలేరు:** తెలంగాణ లో 5వ పోలీస్ గేమ్స్ , స్పోర్ట్స్ మీట్–2026లో బ్యాడ్మింటన్ ఓపెన్ మెన్ డబుల్స్ విభాగం నిర్వహించగా వేలేరు ఎస్ఐ ఏ. సురేష్ బంగారు పతకం సాధించారు. ఈసందర్భంగా సురేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో నిర్వహించిన ఈ పోటీల్లో ఎస్ఐ ఏ. సురేష్, కాజీపేటకు పోలీస్ స్టేషన్ కు చెందిన పీసీ కె. వేణుచారి జోడీగా పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచారు.పోలీస్ విధులతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించిన ఎస్ఐ ఏ. సురేష్‌ను వేలేరు పోలీస్ స్టేషన్ సిబ్బంది. మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## విజయ పాల సంఘం అధ్యక్షుడిగా గులాం రసూల్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** కామారెడ్డి గూడెం గ్రామంలోని విజయ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన అధ్యక్షునిగా మహ్మద్ గులాం రసూల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాల ఉత్పత్తిదారులకు బోనస్ అందించలేకపోతున్నానని పేర్కొంటూ ప్రస్తుత అధ్యక్షుడు పంగ శ్రీనివాస్ స్వచ్ఛందంగా రాజీనామా చేయడంతో సభ్యులు గులాం రసూల్‌ను తిరిగి అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు యాదయ్య, యాదవరెడ్డి, సతీష్, చంద్రయ్య, లక్ష్మ య్య, మణెమ్మ, జోజమ్మ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## గిన్నీస్ రికార్డు సాధించిన బాలు కుమార్, రమేష్‌లను సన్మానించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ గిన్నీస్ బుక్ రికార్డు పోటీలలో వివిధ దేశాల నుంచి సుమారు 2వేల మంది క్రీడాకారులు పాల్గొన్న షాటోకాన్ కరాటే విభాగంలో పాలకుర్తికి చెందిన బాలు కుమార్, రమేష్‌లు అత్యంత ప్రతిభ కనబరిచి గిన్నీస్ బుక్ రికార్డు సాధించడంతో మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోగు శ్రీనివాస్, ఎండీ మదార్, రమేష్, పుల్లయ్య, యాకన్న, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/గణపురం :** ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదినం సందర్భంగా బిజెపి చేపట్టిన సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా గణపురం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం 5, కొత్తపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం అంగన్‌వాడీ ఉత్సవం నిర్వహించారు. బిజెపి మండల కన్వీనర్ మంద మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నె మొగిలి హాజరయ్యారు. సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు ఆలూరి కోమల, దుర్గ సుశీలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంగన్‌వాడీ కార్యకర్తల సేవలు అభినందనీయమని జన్నె మొగిలి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి మాదాసు మొగిలి, సీనియర్ నాయకులు సోమ దామోదర్, మొగిలి, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కట్కం అశోక్

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** మండలంలోని రాపెల్లి కోట గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మోతె రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణిచగా గురువారం కాంగ్రేస్‌పార్టీ మండల అధ్యక్షుడు కట్కం అశోక్ పరామర్శించారు.రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆదేశాల మేరకు మోతె రాజయ్య దశదిన కర్మలో పాల్గొని ఆర్థిక సహాయం అందించారు. సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక సర్పంచ్ కల్ల గట్టయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు కాత్రేవుల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో రాజయ్య కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేసారు. అనంతరం కట్కం అశోక్ మాట్లాడుతూ మోతె రాజయ్య కాంగ్రేస్‌పార్టీకి అందించిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గుబాల అరుణ శ్రీనివాస్, మైనారిటీ నాయకుడు గఫార్ ఖాన్, సీనియర్ నాయకులు బొగ్గుల తిరుపతి, గుండాల నీలయ్య,కాటవేని రాజయ్య, వార్డు సభ్యులు అట్టం రాజు, గుండాలరాజబాపు, మల్లేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 100 మెగావాట్ల మైలురాయి సాధించిన ఎన్‌డిసిఎల్

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** పునరుత్పాదక ఇంధన రంగంలో టీజీ ఎన్పీడీసీఎల్ మరో కీలక మైలురాయిని సాధించింది. పియం కుసుమ్ ఏ పథకం కింద సంస్థ పరిధిలోని మొత్తం 18 సర్కిళ్లలో 100 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించడం గొప్ప విజయమని సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు. సౌర విద్యుత్‌కు ప్రాధాన్యతనిస్తూ, పునరుత్పాదక విద్యుత్ దిశగా టీజీ ఎన్పీడీసీఎల్ చేపడుతున్న చర్యలకు ఈ మైలురాయి నిదర్శనమని సీఎండీ పేర్కొన్నారు. రైతుల భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తితో పాటు రైతులకు అదనపు ఆదాయ అవకాశాలను కల్పించడమే పియం కుసుమ్ ఏ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ పథకం ద్వారా రైతులు తమ భూముల్లో సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవడంతో పాటు, ఉత్పత్తి అయ్యే అదనపు విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసే అవకాశం లభిస్తుందని సీఎండీ వివరించారు. తద్వారా రైతుల ఆర్థిక సాధికారతతో పాటు స్థానికంగా పునరుత్పాదక విద్యుత్ లభ్యత పెరగడం, సంప్రదాయ ఇంధన వనరులపై ఆధారపడటం తగ్గడం వంటి ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు.18 సర్కిళ్ల పరిధిలో పియం కుసుమ్ ఏ పథకం అమలులో అధికారులు, ఇంజినీర్లు, సిబ్బంది సమన్వయంతో చేసిన కృషిని సీఎండీ



అభినందించారు. సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత వేగంగా విస్తరించేందుకు అవసరమైన చర్యలను కొనసాగించాలని సూచించారు.ప్రస్తుతం మరో 200 మెగావాట్ల సౌర విద్యుత్ సామర్థ్యం వివిధ దశల్లో ఉందని, రానున్న 3 నుంచి 4 నెలల్లో మొత్తం 300 మెగావాట్ల సౌర విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు.సౌర విద్యుత్ విస్తరణ ద్వారా రైతులకు అదనపు ఆదాయం, వినియోగదారులకు పర్యావరణహిత విద్యుత్, సంస్థకు పునరుత్పాదక ఇంధన సామర్థ్య విస్తరణ అనే మూడు ప్రధాన ప్రయోజనాలను సాధించే దిశగా టీజీ ఎన్పీడీసీఎల్ ముందుకు సాగుతోందని తెలిపారు.100 మెగావాట్ల మైలురాయి సాధనతో ప్రారంభమైన ఈ ప్రస్థానం త్వరలో 300 మెగావాట్ల స్థాయికి చేరుకోనుండటం టీజీ ఎన్పీడీసీఎల్ పునరుత్పాదక ఇంధన విస్తరణకు మరో కీలక ఘట్టంగా నిలవనుందని స్పష్టం చేశారు.

## ఎయిడ్స్ నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఎయిడ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ఎయిడ్స్ నిర్మూలన బైక్ అవగాహ నర్యాలీని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అవగాహన కల్పించడం, అపోహలను తొలగించడం, నివారణ చర్యలు పాటించడం ద్వారా ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టవచ్చని పేర్కొన్నారు. ఎయిడ్స్ వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, నివారణ మార్గాలపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కోసం అనేక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి సివిల్, ప్రభుత్వ ఆసుపత్రుల వరకు అవసరమైన పరీక్షలు, వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యాధి నివారణ, నియంత్రణకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో వైద్య సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , డీఎంహెచ్‌ఓ డా॥ మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల అనుభవమే సమాజానికి మార్గదర్శకం

**ప్రజాపక్షం/ములుగు :** వృద్ధుల అనుభవం, జ్ఞానం సమాజానికి మార్గదర్శకమని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం 2026ను పురస్కరించుకొని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ముఖ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు మాట్లాడుతూ వయస్సు శరీరానికి మాత్రమేనని, మనసుకు వయస్సుతో సంబంధం లేదని పేర్కొన్నారు. ప్రజలందరి సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు రూపొందించి సంక్షేమ పాలన అందిస్తోందన్నారు. వయోవృద్ధులు డే కేర్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలిపారు. వయోవృద్ధ మహిళలు ప్రత్యేక మహిళా సంఘాల్లో చేరి ప్రభుత్వ పథకాలు, సంఘ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుటుంబ సభ్యులు వృద్ధులను ప్రేమాభిమానాలతో చూసుకోవాలని, వారి ఆరోగ్యం, భద్రత, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థకు వృద్ధులే బలమైన పునాదులని అన్నారు. వారి అనుభవాలు, సలహాలు భావితరాలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. వయోవృద్ధులను గౌరవంగా చూసుకుంటూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం వయోవృద్ధుల సంక్షేమ ప్రతిజ్ఞ చేశారు. వయోవృద్ధులను ఘనంగా సన్మానించి, అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడల్లో విజేతలుగా నిలిచిన వయోవృద్ధులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, బిడబ్ల్యూఓ ప్రేమలత, ఏపిడి శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నైనుపాకలో ఘనంగా పోషణ్ అభియాన్ ఉత్సవాలు

**ప్రజాపక్షం/చిట్యాల :** చిట్యాల మండలంలోని నైనుపాక రైతువేదికలో క్లస్టర్ పరిధిలో పోషణ్ మాసోత్సవాల్లో భాగంగా పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఆకునూరి సునీత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నైనుపాక సర్పంచ్ నక్క భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణులకు సాంప్రదాయబద్ధంగా సీమంతాలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పౌష్టికాహారం ప్రాధాన్యతపై వివరించారు. గర్భిణులు రోజువారీ ఆహారంలో పౌష్టిక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే శిశువు ఆరోగ్యంగా జన్మిస్తుందని, గర్భధారణ సమయంలో వైద్యుల సూచనలు పాటిస్తూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ప్రతి గర్భిణీకి ప్రధానమంత్రి మాతృ వందన యోజన నమోదు చేయించి, ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే 0 నుండి 6 ఏళ్లలోపు చిన్నారుల్లో పోషకాహార లోపాలు, ఇతర ఆరోగ్య సమస్యలను నవచేతన యాప్ ద్వారా త్వరగా గుర్తించి, అవసరమైన వారికి రిఫరల్ ద్వారా ఆసుపత్రికి పంపే విధానంపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఎదుగుదల, ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోషకాహార లోపాలను నివారించేందుకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డి రాములు, నాపాక ఆలయ చైర్మన్ యాదయ్య, పంచాయతీ కార్యదర్శి గోల్కొండ శ్రీకాంత్, హైస్కూల్ హెచ్‌ఎం సుధాకర్, సిఆర్‌పి తిరుపతి, సుజాత, కరుణలతో పాటు క్లస్టర్ పరిధిలో మిగతా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, వివోఏలు, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మార్కెట్ అభివృద్ధిపై బిఆర్‌ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం

**ప్రజాపక్షం/కాటారం :** మండలకేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై బిఆర్‌ఎస్ నాయకడు పుట్ట మధు చేసిన విమర్శలనుకాంగ్రేస నాయకులు ఖండించారు గురువారం కాటారంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో కాంగ్రేస పార్ట జిల్లా అధికార పరతినిధి పంతకాని సమ్మయ్య మండల అధ్యక్షుడు తెప్పల దేదేందర్‌రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీపాద వెజ్ అండ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు దాదాపుపూర్తయ్యాయని తెలిపారు.గతంలో బిఆర్‌ఎస్‌పదేళ్ల పాలనలో మార్కెట్ కమిటీ అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. అభివృద్ధి పనులు జరుగుతున్నా జరగడం లేదన ఇపుట్ట మధు మాట్లాడడం సరికాదని అన్నారు.కమీషన్ల గురిచి మాట్లాడే ముందు కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన విమర్శలను గుర్తు చేసుకోవాలని అన్నారు. కమీషన్లకు తావు లేకుండా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పనులు నిర్వహిస్తూ అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.పుట్ట మధు అభివృద్ధిపై చర్చించాలనుకుంటే దామరకుంటలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలపై మాట్లాడాలని అన్నారు. ప్రతిపక్షనాయకులు రాజకీయ ప్రయోజనాలకంటే ప్రజా సమస్యలు అభివృద్ధి అంశాలపై దృష్టిసారించాలని హితవు పలికారు. వాస్తవాలు తెలుసుకుని విమర్శలు చేయాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు పిల్లమరి రమేష్,కాళేశ్వరం ఆలయ డైరెక్టర్ బీసుల నర్సయ్య,మంథని డివిజన్ యువజన అధ్యక్షుడు చీమల సందీప్,గంట దేవదాస్ పాల్గొన్నారు.

## ఆసుపత్రికి సిరంజ్‌లు అందజేత

**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జ్వరాలు ఇతర అనారోగ్య సమస్యలతో వచ్చే పేద ప్రజలకు అవసరమైన సిరంజీలు కూడా అందుబాటులో లేని విషయం తెలుసుకున్న ములుగు బిఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి సహకారంతో బీఆర్‌ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మి నారాయణ సిరంజీలను ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ లకు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం సిరంజీలు కూడా లేకపోవడం బాధాకరమన్నారు. పేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడుతున్నారని, వారికి అవసరమైన మందులు, వైద్య సామగ్రి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు కనీస వైద్య సదుపాయాలు కల్పించాలి. సిరంజీలు కూడా అందుబాటులో లేని పరిస్థితి పునరావృతం కాకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి అని కుడుముల లక్ష్మి నారాయణ ప్రజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు భూట్టో దంతనపల్లి నరేందర్, గుడివాడ శ్రీహరి, అలీమోద్దీన్ సయ్యద్ గోర యాకుబ్ పాషా పాల్గొన్నారు.

## ఏడాది దాటినా చీకట్లోనే పసర చౌరస్తా ..దసరాకైనా వెలుగులు వస్తాయా?

**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** మేడారం సమీపంలోని పసర ప్రధాన చౌరస్తా రాత్రివేళ చీకటిమయంగా మారుతోంది సర్పంచ్ బాధ్యతలు చేపట్టి సంవత్సరం దాటుతున్న పసర చౌరస్తాలో ఏర్పాటు చేసిన వీధి దీపాలు వెలగకపోవడం పై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పండుగలు రద్దీ సమయాల్లోనైనా లైట్లు వెలిగిస్తారన్న ఆశతో ఎదురుచూస్తున్న సమస్య పరిష్కారం కావడం లేదని ప్రజలు అంటున్నారు పసర చుట్టుపక్కల దాదాపు 42 గ్రామాలు ఉండటంతో ఆయా గ్రామాల ప్రజలు నిత్యం పసరకు రాకపోకలు సాగిస్తుంటారు అంతే కాకుండా మేడారం ప్రముఖ పర్యాటక ఆధ్యాత్మిక ప్రాంతం కావడంతో మార్గంలో నిత్యం వాహనాల రాకపోకలు ఉంటాయి దీం తో పసర చౌరస్తా ఎప్పుడూ రద్దీగా ఉంటుంది పలు పత్రికల్లో పలు సార్లు వచ్చిన స్పందించని అధికారులు పాలకవర్గం ? ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతుందని స్థానిక వర్గాలు చర్చించుకుంటున్నారు చీ కట్లో ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించకపోవడంతో ప్ర మాదాల ముప్పు పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**దసరా వేళల్లోనైనా వెలుగులు రావాలి**

దసర పండుగ సందర్భంగా మేడారం వైపు పసర వైపు రాకపోకలు మరింత పెరిగే అవకాశం ఉంది ఇలాంటి సమయంలో ప్రధాన చౌరస్తా చీకటిలో ఉండటం వల్ల ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతుందని స్థానాకులు చెబుతున్నారు ప్రజలు వాహనదారుల భద్రతను దృష్టిలో పెట్టుకుని పసర చౌరస్తాలోని వీధి దీపాలను వెంటనే మరమ్మతులు చేసి వెలిగించాలని గ్రామ పంచాయతీ అధికారులను స్థానికులు కోరుతున్నారు కనీసం దసర పండుగ నాటికైనా చౌరస్తాకు పూర్తి స్థాయిలో వెలుగులు తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.

# సిల్వర్ జూబ్లీ వేడుకలను విజయవంతం చేయండి



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : శ్రీ సాయి మీరా కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 19న నిర్వహించే సిల్వర్ జూబ్లీ వేడుకలను విజయవంతం చేయాలని సాయిబాబా మందిర చైర్మన్ హరగోపాల్ శర్మ కోరారు. గురువారం హనుమకొండ శ్రీదేవి ఏషియన్ మాల్ ప్రాంతంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీ సాయి మీరా కల్చరల్ సొసైటీ సిల్వర్ జూబ్లీ వేడుకల కరపత్రాన్ని సాయిబాబా పాదాల చెంత పెట్టి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మందిర చైర్మన్ మతుకు మల్లి హరగోపాల్ శర్మ, శ్రీ సాయి మీరా కల్చరల్ సొసైటీ వ్యవస్థాపకులు,చైర్మన్ కర్లకుంటి పోతనాచారి విశ్వకర్మ మాట్లాడుతూ శ్రీ సాయి మీరా కల్చరల్ సొసైటీ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో డిసెంబర్ 19న హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించే సిల్వర్ జూబ్లీ మహోత్సవాలను ఆదరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సంస్కృతి పరిమళాలు, కాకతీయ కళావైభవపు వెలుగులు, భారతీయ శాస్త్రీయ కళల మధుర సమ్మేళనంగా సాగే ఈ అపూర్వ సాంస్కృతిక మహోత్సవానికి కవులు, కళాకారులు, సంగీత ప్రియులు, హితులు, శ్రేయోభిలాషులు ,ప్రజలు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మందిర ధర్మకర్త నిమ్మల శ్రీనివాస్, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కోశాధికారి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ , వాణిశ్రీ, పద్మజా రెడ్డి, జయశ్రీ, శ్రీమన్నారాయణ, సుధాకర్, ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

## సోలార్‌తో వినియోగదారులకే అదనపు ఆదాయం

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ ఉత్పత్తితో వినియోగదారులు విద్యుత్ ఖర్చు తగ్గించుకోవడంతో పాటు మిగులు విద్యుత్‌ను సంస్థకు విక్రయించి అదనపు ఆదాయం పొందవచ్చని ఎన్పీడీసీఎల్ డీఈబి సారయ్య తెలిపారు. గురువారం సేవా సేతు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా రాయితీతోపాటు బ్యాంకు రుణ సదుపాయం లభిస్తుందని, 3 కిలోవాట్ల సోలార్ వ్యవస్థకు జామీను అవసరం లేదని చెప్పారు. గృహ విద్యుత్ సర్వీసు, అనువైన రూఫ్‌టాప్ ఉన్నవారు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఏఈలు రవీందర్, శంకర్, శివకుమార్, శ్వేత, సబ్ ఇంజనీర్ సాధన, హరిత, వినియోగదారులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్‌రెడ్డి జ్ఞాపక పత్రం అందజేత

ప్రజాపక్షం/నల్లబెల్లి : ఇటీవల గుండెపోటుతో అస్వస్థతకు గురై మృతి చెందిన నర్సంపేట మాజీ ఎంఎల్‌ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి కి తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో శ్రద్ధాంజలి ఘటించి ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అధికారికంగా శ్రద్ధాంజలి జ్ఞాపక పత్రాన్ని అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు . ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యాశారద ఆదేశాల మేరకు నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ మాజీ ఎంఎల్‌ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి సతీమణి పెద్ది స్వప్నకు జ్ఞాపక పత్రాన్ని అందజేసినట్లు చెప్పారు .

## కుటుంబాన్ని పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: మండలంలోని వడ్డేగూడెం ఎస్సీ కాలనీకి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిన్న ఎల్లయ్య కుమారుడు చంద్రయ్య చిన్న కుమార్తె అంబిక అనారోగ్యంతో మృతిచెందగా స్టేషన్‌ఘన్‌పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అంబిక చిత్రపటానికి నివాళులు అర్పించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రాజేందర్, అనిల్, శోభన్ బాబు, సోమయ్య, రాజు, హరికృష్ణ, గ్రామ పెద్దలు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయుడిని సన్మానించిన సిఐ చెన్నూరి శ్రీనివాస్



ప్రజాపక్షం/భూపాలపల్లి : ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తించి, ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన మహమ్మద్ సర్వర్ అహ్మద్ ను భూపాలపల్లి సిఐ చెన్నూరి శ్రీనివాస్ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, సర్వర్ అహ్మద్ ఉద్యోగ జీవితంతో పాటు, జర్నలిస్టు, సామాజిక సేవ రంగంలో మంచి పేరు సంపాదించాడని కొనియాడారు. ఉద్యోగ విరమణ పొందిన సర్వర్ అహ్మద్ తన జీవితం ప్రజాసేవలో ముందుండాలని తెలిపారు. వెంకటాపూర్ మండలంలో ఎస్ఐగా పనిచేసిన కాలంలో సర్వర్ అహ్మద్ చేదోడు, వాదోడుగా ఉన్నాడని, తెలిపారు. ఈ సందర్భంగా ఆప్యాతతో వెంకటాపూర్ లో ఎస్సైగా పనిచేసినప్పటికీ తరపున ఒక శాలువా, భూపాలపల్లి సిఐ తరఫున మరొక శాలువతో సన్మానించి స్నేహభావాన్ని చాటుకున్నారు. కాగా భూపాలపల్లి సిఐ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సిఐ చెన్నూరి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సర్వర్ అహ్మద్, సీనియర్ జర్నలిస్ట్ లు నల్లబెల్లి సాంబయ్య పటేల్, ఎర్రం సతీష్ కుమార్, నాయకులు షేక్‌ఆసిఫ్ లు కలిసి శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతిభను వెలికితీయడమే లక్ష్యం



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని జూనియర్ కళాశాలల విద్యార్థుల లాన్ టెన్నిస్ అండర్19 సెలక్షన్స్ గురువారం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి జిల్లా జూనియర్ కళాశాలల క్రీడా కార్యదర్శి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపిక పోటీలకు హనుమకొండ లాన్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు సెలక్షన్స్ దోహదపడతాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని, లాన్ టెన్నిస్‌లో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని క్రీడాకారులకు సూచించారు.కార్యక్రమంలో హనుమకొండ పాఠశాలల క్రీడా కార్యదర్శి వాసుదేవరావు, ఫిజికల్ డైరెక్టర్లు సతీష్, రామ్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, సిరికొండ సుదర్శన్, వెంకట్, వినీల్, మల్లయ్య, శ్రీనివాస్, రాధిక తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ జూనియర్ కళాశాలలకు చెందిన క్రీడాకారులు సెలక్షన్స్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పోషకాహారంతో రక్తహీనతకు చెక్



ప్రజాపక్షం/ఖానాపురం: మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 9వ పోషణ పౌష్టికాహార కార్యక్రమంలో భాగంగా ఖానాపురం మండల కేంద్రంలో నర్సంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించారు. మహిళల్లో పోషకాహార స్థితి, రక్తహీనత నివారణ, చిన్నారుల ఎదుగుదల, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ రమేష్, ఎంపిడిఓ అద్వైత, సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ మహిళలు ఆకుకూరలు, క్యారెట్, బీట్‌రూట్, కొబ్బరి, రాగి, పాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. మహిళలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహిస్తూ రక్తహీనతను తొలిదశలోనే గుర్తించి అవసరమైన చికిత్స అందించాలన్నారు. చిన్నారులకు బాలామృతం ఎంతో ప్రయోజనకరమైన పోషకాహారమని, దానితో లడ్డూలు, దోసెలు, చపాతీలు తదితర ఆహార పదార్థాలను తయారు చేసి అందించవచ్చని వివరించారు. మూడు నెలల నుండి రెండేళ్ల వయసు వరకు పిల్లల ఎదుగుదలలోని వివిధ దశలను క్రమం తప్పకుండా పరిశీలించి, అభివృద్ధిలో లోపాలను తొలిదశలోనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల నిరోధక ఎన్‌జీఓ ప్రతినిధి ప్రభాకర్, ఏపిఎం రమాదేవి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమ, తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంతమ్మకు అజయ్‌కుమార్ నివాళి

ప్రజాపక్షం/నెక్కొండ: పట్టణానికి చెందిన మూసిన కాంతమ్మ దశ దిన కార్యక్రమానికి తెలంగాణ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యుడు, మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ హాజరై కాంతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రం, గౌడ సంఘం నాయకుడు కారింగుల సురేష్, సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు సొల్లేటి రవికుమార్, మాజీ వార్డు సభ్యులు పుట్టపాక యాదగిరి, మూసిన మాధవ్, కుటుంబ సభ్యులు మూసిన రమేష్, వేణు, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుకొమ్మను పట్టించుకోని అధికారులు

ప్రజాపక్షం/ కమలాపూర్: కమలాపూర్ మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణలో ప్రధాన రహదారికి సమీపంలో ఉన్న ఒక వృక్షం యొక్క కొమ్మ విరిగి నేలకు వేలాడుతుంటే నెలలు గడుస్తున్న మండల అభివృద్ధి కార్యాలయంలోని అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదని కార్యాలయానికి వచ్చే మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆ చెట్టుకొమ్మ ఉండడం వల్ల ఐకెపి, అభివృద్ధి కార్యాలయంకు వెళ్ళే వాహనదారులకు, ప్రజలకు ఆ కొమ్మ వల్ల ఆటంకాలు జరుగుతున్నాయి. కొన్ని సందర్భాలలో గాయాలు అవుతున్నాయని, ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని ఆ చెట్టు కొమ్మను తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## విబి జి రామ్‌జీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి




ప్రజాపక్షం/వేలేరు: గ్రామీణ ప్రాంతాల ఆర్థిక పురోగతి, మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వీబీజీ రామ్‌జీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీచర గ్రామ సర్పంచ్ మరిజె అనిత నర్సింగారావు, ఎంపీడీఓ కిషన్ నాయక్ కోరారు.గురువారం పీచర గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పథకం ద్వారా 125 రోజుల ఉపాధి హామీ పనిదినాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పనిచేసిన వారికి రోజుకు రూ.300 వేతనం నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని పేర్కొన్నారు. నీటి సంరక్షణ, రహదారులు తదితర అభివృద్ధి పనులను చేపట్టి గ్రామాల రూపురేఖలు మార్చుకోవచ్చని అన్నారు.కార్యక్రమంలో గడికందుల ప్రశాంత్, కార్యదర్శి రంజిత్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పరమేష్, టీఏ కరుణాకర్, అంగన్‌వాడీ టీచర్, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనగామ మున్సిపాల్టీలో ఘనంగా 74 ఏళ్ల వేడుకలు

ప్రజాపక్షం/జనగామ: జనగామ మున్సిపాల్టీలో 74 ఏళ్ల వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మున్సిపాల్టీ ఏర్పడి 74 ఏళ్లు అవుతున్న సందర్భంగా గురువారం మున్సిపాల్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాక్షలు తెలుపుకున్నారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమీషనర్ రాజశేఖర్‌రెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు, పార్టీల నాయకులు కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకునాన్నరు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఏకైక మున్సిపాల్టీగా ఉన్న జనగామ అంచెలంచెలుగా ఎదిగింది నేడు జిల్లా కేంద్రంగా ఆవిర్భవించిందన్నారు. సుమారు లక్ష జనాభాకు చేరువవుతున్న జనగామ మున్సిపాల్టీ ఎంతో అభివృద్ధి చెందుతుందని, ఇటీవల మంత్రి కేటాయించిన నిధులతో మరింతగా అభివృద్ధి చెందనుందన్నారు. తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వాహణ, హరితహారం, మౌళిక వసతుల కల్పన వంటివి ముఖ్య ప్రణాళికగా తీసుకోవడం జరిగిందన్నారు. మున్సిపల్ వార్డు సభ్యులు, అధికారులు, ఉద్యోగులు, కార్మికులతో పాటు ప్రతి పౌరుడు జనగామ మున్సిపాల్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని పలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్‌రెడ్డి కౌన్సిలర్లు సువార్త, అందాలు, బూడిద జ్యోతి, రేణుక, అనిత, మధు, భాస్కర్, నాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో శ్రమదానం చేయాలి



ప్రజాపక్షం/నర్సాపూర్ : జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని జిల్లాలోని ప్రతి గ్రామంలో శుక్రవారం రోజు శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతోమాట్లాడుతూ ప్రతి మండలం, గ్రామ అధ్యక్షులు, సర్పంచులు సమన్వయంతో తమ పరిధిలోని గ్రామాల్లో శ్రమదానం నిర్వహించాలని, గ్రామ ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేసి గ్రామాల పరిశుభ్రతకు కృషి చేయాలని సూచించారు. మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, గాంధీ జయంతిని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించాలని కోరారు.

## పౌష్టికాహారంతోనే పిల్లల ఎదుగుదల..

ప్రజాపక్షం/బెజ్జంకి : పౌష్టికాహారంతోనే పిల్లల ఎదుగుదల అని సర్పంచ్ బైర మానస రాజేందర్ అన్నారు.గురువారం మండల పరిధిలోని దాచారం గ్రామంలో పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ మండల అధికారి నాగరాణి, అంగన్వాడీ సిబ్బంది స్వరూప, పుష్ప, ఆశా కార్యకర్తలు, మహిళలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి...



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట అర్బన్ మండలంలోని ఎన్సాన్‌పల్లి గ్రామ పెద్దమ్మ గుడి సమీపంలో కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం మధ్యాహ్నం సుమారు 14:30 గంటలకు రోడ్డు ప్రమాదం జరిగింది. సిద్దిపేట త్రీటౌన్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మి బాబు తెలిపిన వివరాల ప్రకారం ఎన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన కొంతం బాలయ్య(75) తండ్రి పేరు ఎల్లయ్య కారు ఢీకొన్న సంఘటనలో తీవ్ర గాయాలై మృతి చెందారని,బాలయ్య వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళ్తుండగా,తడ్కపల్లి నుండి సిద్దిపేట వైపు వస్తున్న హ్యుందాయ్ క్రెటా కారు నంబర్ టీఎస్17 హెచ్2744ను నడుపుతున్న డ్రైవర్ నీరటి యాదగిరి తండ్రిపేరు రాములు బందారపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి తన వాహనాన్ని నిర్లక్ష్యంగా,అతివేగంగా నడిపి బాలయ్యను వెనుక నుండి ఢీకొట్టినట్లు ఫిర్యాదులో మృతుని కుమార్తె కొంతం రాణి సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని నిర్ధారించుకొని, డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ లక్ష్మీ బాబు తెలిపారు.

## 30 ఏళ్లుగా నోచుకోని అభివృద్ధికి కొత్త అడుగులు



ప్రజాపక్షం/మెదక్: సుమారు 30 సంవత్సరాలుగా సరైన అభివృద్ధికి నోచుకోని మెదక్ పట్టణంలోని 18వ వార్డులో నూతన కౌన్సిలర్ పాత శశాంక్ చొరవతో అభివృద్ధి పనులు ఊపందుకుంటున్నాయి. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో వార్డులో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపడుతున్నారు. జిల్లా కేంద్రంలోని 18వ వార్డు పరిధిలోని గాంధీ నగర్, తారమ్మ చర్చి పక్కన ఉన్న వీధి నుంచి మెయిన్ రోడ్ వరకు, అజయ్‌నగర్ ప్రాంతాల్లో సీసీ రోడ్డు పనులు, తదితర అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలకు పరిష్కారం చూపే దిశగా పనులు చేపట్టడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వార్డు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేస్తూ కౌన్సిలర్ పాత శశాంక్ ముందుకు సాగుతున్నారు. గతంలో అభివృద్ధికి దూరంగా ఉన్న ప్రాంతాలకు ప్రాధాన్యతనిస్తూ మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మున్సిపల్ చైర్పర్సన్ రాధిక భూపతి రాజు సహకారంతో వార్డులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి 18వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని కౌన్సిలర్ పాత శశాంక్ పేర్కొన్నారు.

## ఉచిత గుండె, క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం



ప్రజాపక్షం/నిజాంపేట్ : లయన్స్‌క్లబ్ ఆఫ్ రామాయంపేట ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని వంజరి సంఘం భవనంలో ఉచిత గుండె, క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ పై వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి వైద్యుల సూచనలు, సలహాలు అందించారు. దాదాపు 200 మంది శిబిరాన్ని సందర్శించి టెస్టులు చేయించుకొని డాక్టర్ సలహాలు సూచనలు సంబంధిత మెడిసిన్స్ తీసుకోవడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ డిజిపిఒ నరసింహారెడ్డి, టిడిపి చారి, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నమెంట్, సీఐ సైదా నాయక్, ఎస్సై బి రాజేష్, సర్పంచ్ నరేందర్, ఉప సర్పంచ్ బాబు, రామాయంపేట లైన్స్‌క్లబ్ అధ్యక్షుడు జీడి తిరుపతి గౌడ్, డిస్ట్రిక్ట్ సెక్రటరీలు దేమే యాదగిరి, లక్ష్మణ్ యాదవ్, వంగర కైలాసం, శివకుమార్, రమేష్, ఎండి అజ్గర్, నాయిని వెంకటేశం, చీకోటి వెంకటేశం, మహేష్, సిద్దరామరెడ్డి, వినయ్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను తిట్టుటకు వందల కోట్లు ఖర్చు పెట్టి సభలు పెట్టుడా

ప్రజాపక్షం / హుస్నాబాద్ :తెలంగాణ ముఖ్య మంత్రి రేవంతురెడ్డి కేవలం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేకర్ రావును తిట్టడం కోసం కోట్లాది రూపాయాలు ఖర్చు పెట్టి 10 జిల్లాల ప్రజలకు సిరిసిల్లకు సభకు తరలించి ప్రజాధనం వృధ చేయడం ఎందుకని బిఆర్ ఎస్ ఆధికారప్రతినిధి ఐలేని మల్లికార్జున్‌రెడ్డి నిలదీశారు. గురువారం ఆయన హుస్నాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నిక ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండ కల్లిబొల్లి కబుర్ల చెప్పి కాలం వెల్లదీస్తున్నారని ఆరోపించారు. కేవలం కెసి ఆర్ కుటుంబాన్ని తిట్టడం ఒక ముఖ్యమంత్రి తన హుందాతనం మరిచి పోతున్నారని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో నిర్మాణాలు చేపట్టి పనులు పూర్తి చేసుకున్నభవనాలు తో పాటు అనేక అభివృద్ధి పనులకు నేడు వారి శిలఫలకాలు పెట్టుకుని ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నారే తప్ప కొత్తగా చేసిన అభివృద్ధి పనుల ఎక్కడ చేశారో చూపించాలని డిమాండ్ చేశారు. కేవలం ముఖ్యమంత్రి తన సీటును కాపాడుకోవడం కోసం బిఆర్ ఎస్ పార్టీని వాడుకుంటున్నారని ఆరోపించారు. మీరు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవెర్చకుండ ప్రజలు తప్పుదొవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతులకు కష్టాలు కన్నీళ్లు గుర్తుకు వచ్చె విధంగా ప్రభుత్వం ప్రవర్తిస్తుందని అన్నారు. ఎన్ని చెప్పిన ప్రజలుకాంగ్రెస్ ను బొందపెట్టడు ఖాయమని 2029లో బిఆర్ ఎస్ పార్టీ ఆధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు.

## ఆయిల్ పామ్ తోటలో అంతర్ పంటగా కోకా సాగు



ప్రజాపక్షం/కొండపాక : దుద్దేడా రైతువేదిక లో ఉద్యాన శాఖ వారిచే ఆయిల్ పామ్ రైతులకు ఆయిల్ పామ్ తోటలలో అంతర పంట సాగుగా కోకో సాగు పంట మీద అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కోకో సాగు కి ఒక హెక్టారు కి 400 మొక్కలు పెట్టవచ్చు. దీనికి ఉద్యాన శాఖ వారిచే హెక్టారు కి 20000 సబ్సిడీ 2 సంవత్సరాల పాటు రైతుకి అందించబడుతుంది. కోకో సాగు పై మండెల్జ్ కోకో కంపెనీ నుండి మనోజ్, అరవింద్ గారు రైతులకి టెక్నికల్ సెషన్ తీసుకోవడం జరిగింది. ఆయిల్ పామ్ తోటలో నాలుగవ సంవత్సరం తరువాత ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే దాని పైన కూడ రైతులకి ఉన్న సందేహాలకి సూచనలు ఇవ్వడం జరిగింది . ఆయిల్ పామ్ పంట 30 సంవత్సరాల వరకు ఉంటుంది. ఉద్యాన శాఖ వారిచే మొక్కలు, డ్రిప్ సబ్సిడీ లో అందించబడుతుంది. మొదటి 4 సంవత్సరాలు అంతర పంటలతో లాభం పొందవచ్చు. అంతర పంటలకు, ఫర్టిలైజర్స్ కి ఎకరానికి 4200 / నాలుగు సంవత్సరాల పాటూ అందజేయటం జరుగుతుంది. ప్రస్తుతం టన్ను ఆయిల్ పామ్ ధర 24000 రూపాయలు ఉంది. జిల్లా వ్యాప్తంగా 15000 ఎకరాల్లో ఈ ప్రోగ్రామ్ లో జిల్లా ఉద్యాన శాఖ అధికారిని సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారిని స్వరూప రాణి, ఉద్యాన శాఖ ఏడిహెచ్ శ్యామ్ రావు రాథోడ్, జిల్లా ఆయిల్ ఫీల్డ్ అధికారి భాస్కర్ రెడ్డి, మండల ఉద్యాన శాఖ అధికారులు కౌసల్య, మౌనిక, రమేష్, బాలాజీ, సౌమ్య, డ్రిప్ ఇరిగేషన్ కంపెనీస్,ఆయిల్ఫేడ్ ఫీల్డ్ ఆఫీసర్స్, రైతులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాల సందర్శించిన ఎంఈఓ



ప్రజాపక్షం/కొండపాక : కుకునూర్ పల్లి మండలం తిప్పారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం మండల విద్యాధికారి బచ్చలి సత్తయ్య ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న విద్యా కార్యక్రమాలను, మౌలిక వసతులను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ ఏ 1 పరీక్షలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అనంతరం తరగతి గదుల్లో విద్యార్థులతో ముచ్చటిస్తూ, సమయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని, ప్రణాళికాబద్ధంగా చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగ చెరువు బాధితుల గోస



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: మాజీ సిఎం కెసిఆర్ వ్యవసాయ క్షేత్రం కోసం తవ్విన పాండురంగ చెరువులో భూములు కోల్పోయిన రైతులకు నేటికి న్యాయం జరగలేదనే వాస్తవం వెలుగులోకి వచ్చింది. సర్వే నెంబర్ 325లో ప్రభుత్వ భూముల సర్వే జరుగుతున్న వేళ,ఆ చెరువులో భూములు కోల్పోయిన రైతులు గురువారం గజ్వేల్ మాజీ ఎంఎల్‌ఏ తూముకుంట నర్సారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తమను మోసం చేసిందని బాధిత రైతులు మొండి భిక్షపతి, రమేష్, కుంట బాల్‌చంద్రం, సత్యం తదితరులు మాట్లాడుతూ మాజీ సిఎం కెసిఆర్ చెరువు కోసం మా భూములు తీసుకున్నారని, భూమికి భూమి ఇస్తామన్నారు కాని ఇవ్వలేదని తెలిపారు.

**న్యాయం చేస్తా నర్సారెడ్డి హామీ...**

పాండురంగ చెరువులో 55 ఎకరాల భూములు కోల్పోయిన భాధిత రైతులకు అన్యాయం జరిగింది నిజమేనని, భూమి కోల్పోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా నని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొండి స్వామి,కుమ్మరిభాస్కర్,ఎడ్ల మల్లయ్య,కుమ్మరి రాములు,కుంట సత్యం,ముక్కిడి దేవానంద్, నారని మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యాలు పూర్తి చేయాలి



ప్రజాపక్షం / మెదక్ : జిల్లాలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి హౌసింగ్, రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి 1,500 ఇళ్లు మంజూరైనందున అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు, దరఖాస్తుల పరిశీలన, ఫీల్డ్ వెరిఫికేషన్‌ను వేగవంతం చేయాలన్నారు. మొదటి విడతలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేయించాలన్నారు. పథకం అమలులో పారదర్శకత, వేగం, సమర్థతతో పనిచేసి అర్హులందరికీ ప్రయోజనం అందేలా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్డీవో పీడీ శ్రీనివాసరావు, తహసీల్దార్లు, హౌసింగ్ ఏఈలు, డీఈలు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీరు లీకేజీ



ప్రజా పక్షం/ రేగోడు: మెదక్ జిల్లా రేగోడు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ వెళ్లే పైప్ లైన్ లీకేజ్ కావడంతో మిషన్ భగీరథ నీరు కాలుష్యం అవుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత నెల రోజులుగా నీరు వృధాగా పోతున్నాయ కాలుష్యం అవుతున్న అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికార స్పందించి పైప్లైన్ మరమతను చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు

## ఊట కుంట నిర్మాణంతో భూగర్భ జలాలు పెంపు

ప్రజాపక్షం/రేగోడు: జల వనరులు పెంచేందుకు నీటి కుంటలు నిర్మించుకోవాలని ఏపీవో జగన్మోహన్ అన్నారు. గురువారం రేగోడు మండలంలోని తిమ్మాపురం గ్రామంలో బి వి జి రామ్ జి పథకం ద్వారా నిర్మిస్తున్న ఊటకుంటకు సర్పంచ్ నిర్మల ఉపాధి పనులను ప్రారంభించారు. ఊట కుంట నిర్మాణంతో భూగర్భ జలాలు పెరుగుతాయని కూలీలకు ఉపాధి లభిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ విజయ్ పంచాయతీ కార్యదర్శి సురేందర్ సింగ్ మధుసూదన్ నాయకులు సుదర్శన్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సంక్షేమ, మహిళా, శిశు, వికలాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ మహబూబాబాద్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముందు మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్, దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారుల కోసం నిర్వహించిన "తొలిముద్ద" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తో కలిసి పాల్గొని చిన్నారులకు స్వయంగా ఆహారం అందించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, సమగ్ర అభివృద్ధి కోసం అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.అనంతరం నిర్వహించిన అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ



నాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ మాట్లాడుతూ తల్లిదండ్రులను, వృద్ధులను కంటికి రెప్పలా చూసుకోవడం కుటుంబ సభ్యుల ప్రాథమిక కర్తవ్యమని అన్నారు. ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారికి ఎలాంటి సమస్యలు తలెత్తినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు, తన నిజ జీవితంలో జరిగిన సంఘటనలు గుర్తుకు చేసుకునీ భావోద్వేగానికి లోనై కంటా తడి పెట్టుకున్నారు, బిజి షెడ్యూల్ వలన పిల్లలతో ఆత్మీయంగా సమయం గడపడం లేదని ఇతరులకు అలాంటి పరిస్థితులు రాకుండా పిల్లలకు మానవత్వ విలువలు నేర్పించే బాధ్యత అందరూ తీసుకోవాలన్నారు, జిల్లా కేంద్రంలో ప్రత్యేక నందనవనం లాగా స్థలం కేటాయించి ఒక్క భవనం నిర్మాణం, చేయడానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ సమాజానికి విశేష సేవలందించిన పెద్దలను గౌరవించుకోవడం మన సంస్కృతిలో భాగమని తెలిపారు. వృద్ధాప్యంలో వారికి అవసరమైన ఆరోగ్య సేవలు, ప్రభుత్వ పింఛన్లు, సంక్షేమ పథకాలను పారదర్శకంగా, ప్రాధాన్యత క్రమంలో అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే సీనియర్ సిటిజన్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే స్పందించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి సైబర్ మోసాలు గురికావద్దని, ఫేక్ కాల్స్, డిజిటల్ అరెస్ట్ లు అని వచ్చే బెదిరింపు కాల్స్ కు భయపడవద్దన్నారు.

## సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహణ



**ప్రజాపక్షం/గూడూరు;** మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన 17 వ విడత సామాజిక తనిఖీ గురువారం జరిగింది.కార్యక్రమంలో భాగంగా ప్రజావేదికను నిర్వహించారు.ఈకార్యక్రమానికి ఏపీడి మల్లీశ్వరి డీవీసీ మన్మోహన్‌రావు ఎంపీడివో టీవీఎల్ఎన్ శాస్త్రీ ఏపివో బన్సీలాల్ ఎస్ఆర్‌పీతో పాటు మండల పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరయ్యారు. ఈసందర్భంగా మండలంలోని 41 గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు వాటికి సంభంధించిన రికార్డులు ఖర్చులు పనులు అమలు తీరు తదితర అంశాలపై సామాజిక తనిఖీ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. సామాజిక తనిఖీలో గుర్తించిన అంశాలను ప్రజావేదికలో అధికారులు సిబ్బంది సమక్షంలో చర్చించారు. ఈసందర్భంగా ఏపీడీ మల్లీశ్వరి మాట్లాడుతూ సామాజిక తనిఖీలో గుర్తించిన చిన్న చిన్న తప్పులు లోపాలను సంబంధి సిబ్బంది వెంటనే సరిదిద్దుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత జవాబుదారీతనం పాటించడంతో పాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. భవిష్యత్‌లో ఇలాంటి లోపాలు పునరావృతం కాకుండా సిబ్బంది మరింత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందేలా అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. సామాజిక తనిఖీ ద్వారా వెలుగులోకి వచ్చిన అంశాలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈప్రజావేధికలో సర్పంచ్ లు మరియు తదితరలు పాల్గోన్నారు.

## చిర్రకుంట తండాలో పోలీసుల ముమ్మర తనిఖీలు

**ప్రజాపక్షం/గూడూరు;** గ్రామాల్లో శాంతి భద్రతలను పటిష్ఠం చేయడం నేరాలను ముందస్తుగా నివారించడం అక్రమ కార్యకలాపాలను బలోపేతం మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా గూడూరు పోలీస్ స్టేషన్ పరిదిలోని రాములుతండా చిర్రకుంట తండా గ్రామాల్లో గురువారం తెల్లవారుజామున ప్రత్యేక కమ్యూనిటి కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. గూడూరు సీఐ పర్యవేక్షణలో సుమారు 40 మంది పోలీసులు పాల్గొన్నారు. ఉదయం 5;30 గంటల నుంచి 7;30 గంటల వరకు రెండు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా సుమారు 200 ఇళ్లను సందర్శించి ప్రజలతో నేరుగా సంభాషించారు.అలాగే వాహనాల తనిఖీలతో పాటు అనుమానాస్పద వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచి తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో సరైన ధ్రువపత్రాలు నంబర్ పేట్లు లేకుండా తిరుగుతున్న 21 వాహనాలను గుర్తించి వాటి వివరాలు నమోదు చేసుకోని నిబంధనల ప్రకారం తదుపరి చర్యల నిమిత్తం స్వాదీనం చేసుకున్నారు. అక్రమ మద్యం (గు



డుంబా) తో పాటు సుమారు 700 లీటర్ల మెల్లం వాష్‌ను గుర్తించి నిబంధనల ప్రకారం అక్కడికక్కడే స్వాదీనం చేసుకుని ధ్వంసం చేశారు. అనంతరం పోలీస్ అధికారులు గ్రామ ప్రజలతో సమావేశమై పలు కీలక అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ద్విచక్ర వాశనదారులు ప్రయాణాల్లో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు వినియోగం మురియు విక్రయాలకు దూరంగా ఉండాలని గ్రామంలోని యువత ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యసనాల బారిన పడకుండా తల్లిదండ్రులు గ్రామ పెద్దలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు.

## సర్ ప్రక్రియ వెంటనే నిలిపివేయాలి

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే తొలగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వామపక్షాల ఆధ్వర్యంలో భారీ ఆందోళన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నేతలు బి విజయసారథి, సమ్మెట రాజమౌళి, హెచ్ లింగ్య, చిన్న చంద్రన్న, మాట్లాడుతూ సర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఓట్ చోరీ చేస్తున్న ప్రధాని మోడీ హోంమంత్రి అమిత్షాలు రాజీనామా చేయాలని దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను తొలగించాలని బిజెపి కుట్ర పన్నుతోందని వారు విమర్శించారు. ఇటీవల కొన్ని రాష్ట్రాల్లో బిజెపి ఓట్ చోరి చేసే ఎన్నికల్లో గెలిచిందని, దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు బిజెపి పై సమర శంఖం పూరిస్తున్నారని తక్షణమే సర్ ప్రక్రియను నిలిపివేసి ఎన్నికల కమిషనర్ను సస్పెండ్ చేయాలన్నారు. ఇక బిజెపి పతనం తప్పదని హెచ్చరిస్తూ ఇటీవల జరిగిన కొన్ని రాష్ట్రాల్లో బిజెపి ఓడిపోయిందని దేశవ్యాప్తంగా మహోద్యమం బిజెపి పై



140 కోట్ల మంది చేస్తున్నారన్నారు. జంతర్‌మంతర్ వద్ద కూడా పెద్ద ఎత్తున ఆందోళన రేపటి నుంచి జరగబోతుందని ఇక బిజెపి మోడీ పని అయిపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నేతలు బి అజయ్ సారధి రెడ్డి, సీతారాం దేవేందర్, పెరుగు కుమార్, రేశ పల్లి నవీన్, రావుల రాజు, బానోత్ బాబు, బానోత్ వెంకన్న, భాష, మధు ,పాపయ్య, కోటేష్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి , తండా సందీప్, నర్రా సంధ్య శ్రావణ్, వెలుగు శ్రావణ్, ఆబోతు అశోక్, బానోతు లింగ్య నాయక్, రజాక్, పులిగుజ్జు వెంకన్న, మోష, వంకాయలపాటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## గుండెంగాలో ఘనంగా పోషణ మాసోత్సవం

**ప్రజాపక్షం/గూడూరు;** పోషకాహార లోపం లేని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా గుండెంగా గ్రామపంచాయతీ సెక్టార్ పరిధిలో పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి స్థానిక సర్పంచ్ బొడ రాజమ్మ సీడీపీవో నీలిమ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులు గర్భిణులు బాలింతలు నిత్యం సమతుల్య పోషకాహారం ఆరోగ్య పరిరక్షణలో వ్యక్తిత పరిసరాల పరిశుభ్రత కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా గర్భందాల్సినప్పటి నుంచి చిన్నారికీ రెండేళ్లు నిండే వరకు ఉండే మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి తల్లులకు విపులంగా వివరించారు. ఈ కీలక సమయంలో అందించే పౌష్టికాహారం సంరక్షణే పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు గట్టి పునాది వేస్తుందని పేర్కొన్నారు. అంగన్‌వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ మంజుల సెక్టార్ సూపర్వైజర్ మంజుల



ఏఎన్ఎం భాగ్యమ్మ అంగన్‌వాడి టీచర్లు ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## 72వ వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలు ప్రారంభం

**ప్రజాపక్షం/గూడూరు;** 72వ వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా గూడూరు మండలంలోని అటవీ శాఖ ఆధ్వర్యంలో వివిధ అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం




చుట్టారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోంబర్ 1 వ తేదీ నుంచి 7 వ తేదీ వరకు ప్రతి అటవీ రేంజ్ పరిధిలో వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలను నిర్వహించాలని ఆదేశాలు జారీ కావడంతో గూడూరు అటవీశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో కార్యక్రమాలను ప్రారంభించారు.ఇందులో భాగంగా గురువారం గూడూరు డిగ్రీ కళాశాలలో కలాశాల ప్రిన్సిపాల్ పురుషొత్తం పరశురాములు సహకారంతో అటవీ శాఖ సిబ్బంది ఇంటర్ విద్యార్థులకు వన్యప్రాణులు అడవుల ప్రాధాన్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వన్యప్రాణల సంరక్షణ అడవుల ప్రాముఖ్యత సహజ వనరుల పరిరక్షణ పర్యావరణ సమతుల్యత తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

**రేపు గూడూరులో ర్యాలీ**

వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా అంక్టోబర్ 2 న గాంధీ జయంతీ కార్యక్రమాలను పురస్కరించుకుని గూడూరు మండల కేంద్రాంలో అవగాహన ర్యాలీ నిర్వహించున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. ర్యాలీ ద్వారా ప్రజలు విద్యార్థులో అడవులు వన్యప్రాణుల సంరక్షణపై చైతన్యం తీసుకురాన్నారు. భీముని పాదం జలపాతం వద్ద క్షేతస్థాయిలో అవగాహన వారోత్సవాల మిగతా రోజుల్లో విద్యార్థులకు వన్యప్రాణి సంరక్షణ చట్టాలు అడవుల ప్రాముఖ్యత సహజ వనరుల పరిరక్షణ పర్యావరణ పరిరక్షన తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.విద్యార్థులను క్షేత్రస్థాయి పర్యటనలకు తీసుకెళ్లి అడవులోని చెట్లు పక్షులు జంతువులు ఇతర జీవవైవిధ్యాన్ని ప్రత్యక్షంగా పరిచయం చేయనున్నారు.

## శిశు గృహ జువైనెల్ జస్టిస్ బోర్డ్, సఖి కేంద్రాల సందర్శన

**పజాఫక్షం / సంగారెడ్డి ః** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ,జిల్లాప్రధాన న్యాయమూర్తి జే భవాని చంద్ర ఆదేశాల ప్రకారం గురువారం శిశు గృహ జువైనల జస్టిస్ బోర్డు ,సఖి కేంద్రం నందు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి బి. సౌజన్య సందర్శించడం జరిగింది. శిశు గృహ నందు న్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి బి. సౌజన్య మాట్లాడుతూ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ద వహించి వారి రక్షణకు తోడ్పాడాలని అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. అదే విధంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొండి అని తెలిపారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని హెచ్చరించారు. సఖీ కేంద్రాన్ని సందిర్శించే భాదితులు యొక్క సమస్యలను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. బార్యా భర్తల విషయాలలో కౌన్సిలింగ్ నిర్వహించి వారికి న్యాయపరమైన చిక్కుల నుండి ఎదురయ్యే సమస్యలను వివరించి సామరస్యంగా పరిష్కరించుకునే విధంగా తెలియజేయాలన్నారు.

## విజయలక్ష్మి...రవీందర్ దంపతులకు మున్నూరు కాపుల నివాళి



**ప్రజాపక్షం/నెక్కొండః** నల్లబెల్లి మండలం లెంకాలపల్లి గ్రామానికి చెందిన కస్తూరి విజయలక్ష్మి రవీందర్ దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గురువారం నిర్వహించిన వారి దశదినకర్మకు నర్సంపేట నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం నాయకులు హాజరై, దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నాగిశెట్టి ప్రసాద్, నర్సంపేట డివిజన్ నాయకుడు నాడెం శాంతి కుమార్, నెక్కొండ మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు మాదాసు రవి, నాయకులు తోట సురేష్, శీలం సత్యనారాయణ, శీలం రమేష్, కేసముద్రం మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షుడు కముటం స్వామి, తదితరులు పాల్గొన్నారు.